

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

20 జులై 2025 పేజీలు : 08

## పేద విద్యార్థులను దత్తత తీసుకున్న సోమిరెడ్డి

**పీ4లో భాగంగా దత్తత తీసుకుని అవసరమైన సామగ్రి సమకూర్చిన ఎమ్మెల్యే సోమిరెడ్డి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

పేద చిన్నారులను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దత్తత తీసుకున్నారు. పీ4లో భాగంగా చిన్నారులను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు వర్షిత, యోగేంద్రకు దుస్తులు, పరుపు, దిండ్లు, దుప్పట్లు, చెప్పులు, ట్రంకుపెట్టె, పుస్తకాలు తదితర విద్యా సామగ్రిని ఎమ్మెల్యే సోమిరెడ్డి అందించారు. పేద చిన్నారుల ఉన్నత చదువుల వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌తో చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్నానని, -మిగతా 2లో

### స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దాం..

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం !




**స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**వింజమూరు, మేజర్‌న్యూస్ :**

స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దామని, ప్లాస్టిక్ ను నిషేధిద్దామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్వచ్ఛ్ ఆంధ్ర..స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. నెలలో మూడోవారమైన శనివారం రోజున వింజమూరులోని స్థానిక బంగ్లా సెంటర్ నుండి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో, సర్పంచి నల్లగొండ్ల సృజన, ఉప సర్పంచ్ గున్నం సుశీల, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామారావు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం హైస్కూల్లో విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెరటి తోటను ప్రారంభించారు. తోటలోనికి వెళ్లి కూరగాయ మొక్కలను పరిశీలించారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లలో పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని, దీనికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరు నిషేధించాలని తెలిపారు. -మిగతా 2లో

### మెట్టప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే..

## మెగా జాబ్‌మేళా

**చేజర్ల, మేజర్‌న్యూస్ :**



ఎన్డీఏ కూటమి నాయకులంతా సమష్టిగా జాబ్‌మేళా విజయవంతం కోసం పనిచేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంటు కార్పొ రేషన్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ కూడా ఆత్మకూరులో ఇంత పెద్దఎత్తున జాబ్ మేళా జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సతీష్‌రెడ్డి, మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాబ్‌మేళాకు హాజరకానున్నారని తెలిపారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో సాంకేతిక విద్యనభ్యసించి ఖాళీగా ఉన్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే జాబ్‌మేళా ధ్యేయం అన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 300కి పైగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కూడా కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. -మిగతా 2లో

### కార్మికుల సమస్యలు పరిష్కారం

## చేయాలి



మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఉదయం సంఘీభావాన్ని తెలియజేశారు. నెల్లూరు సిటీ స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మున్సిపల్ కార్మికులను కలిసి వారి మద్దతును తెలియజేశారు. కార్మికుల ఐక్యంగా పోరాడితే విజయం తప్పక సాధించి తీరుతారని, అంతిమ విజయం కార్మికుల దేనని తెలిపారు. >> 3లో..





తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రేణిగుంట ఎయిర్ పోర్టులో మర్యాదపూర్వకంగా కలసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు.



వివరాలు 2లో

## అక్రమ మద్యం కేసులో కాకాణి పోలీస్ కస్టడీకి

# సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు డుమ్మా..



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** స్థానిక వరికుంటపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు, కొన్ని శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. గైర్హాజరైన అధికారులకు నోటీసులు అందిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గవదగట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన ఆధ్వర్యంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది. అయితే మండలంలోని 24 గ్రామాలు సర్పంచులు, 9 ఎంపీటీసీలు ఉండగా 4 సర్పంచ్‌లు, 4 మంది ఎంపీటీసీలు సభ్యులు హాజరవ్వటం విశేషం. పలు ప్రధాన శాఖల అధికారులైతే డుమ్మా కొట్టారు. పూర్తిస్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు రాక, వచ్చిన వారితోనే సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. మండల సరసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలను వివరించే వారు లేరని, అధికారులు ఆడిందే ఆట-పాడిందే పాటగా సాగిపోతుంది. మండల సమస్యలపై కానీ అభివృద్ధిపై కానీ సమగ్రంగా చర్చ జరిగిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి, జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు. సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకు, వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరుపై సమావేశంలో ఇప్పటివరకు ఎవరూ అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడం లేదు. దీనివల్ల సర్వసభ్య సమావేశం ప్రతిసారి నామమాత్రంగానే జరుగుతుంది. మండల సర్వసభ్య సమావేశంలో కొందరు అధికారులు మాత్రమే సమావేశం ఏర్పాటు చేసుకొని వారు మాత్రమే నామమాత్రంగా వివరాలు చెప్పుకొని గంట సమయంలోనే సమావేశం ముగించుకుంటున్న పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి.

ఇప్పటి వరకు జరిగిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికి తెలియవు. సమావే శంలో సమస్యలపై చర్చకు దారి తీసే ప్రజా ప్రతినిధులు మండలంలో కరువయ్యారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.

# భగత్‌సింగ్ కాలనీలో రౌడీషీటర్ దారుణ హత్య





**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ సమీపంలోని జగనన్న లేఅవుట్లో శనివారం వేకువ జామున దారుణ హత్య చోటు చేసుకుంది. వంశీకృష్ణ అనే రౌడీషీటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున ఇంట్లోకి ప్రవేశించి అది కిరాతకంగా హతమార్చారు. సమాచారం అందుకున్న నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పాతకక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగిందా.. లేక ఇతర కారణాలా.. అనే కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

# పేద చిన్నారులను దత్తతకు తీసుకున్న సోమిరెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

ముత్తుకూరుకు చెందిన మల్లిక వర్షిత (7వ తరగతి), మనుబోలు మండలం వీరంపల్లికి చెందిన చింతగుంట యోగేంద్ర (8వ తరగతి) ఇద్దరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారన్నారు. గిరిజన బాలిక వర్షిత కాలి వేళ్లు నలిగిపోయి వుండగా, టపాసులు కాలుస్తూ ఎస్సీ బాలుడు యోగేంద్ర చేతి వేళ్లు కోల్పోయాడన్నారు. ఈ ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకుని గురుకుల పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టానని, అందులో భాగంగా వారికి అవసరమైన సామగ్రి అందజేశామన్నారు. ఇద్దరు చిన్నారులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నానని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన సమయంలో జన్మభూమి కార్యక్రమం చేపట్టారని, జన్మభూమి కార్యక్రమం అప్పట్లో విజయవంతంగా జరిగిందని, ప్రజలకు రోడ్లు, భవనాలు వంటి వసతులు ఏర్పడ్డాయన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని చేపట్టారని, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, సంస్థలను పీ4లో భాగస్వాముల్ని చేస్తున్నారన్నారు. పీ4లో భాగంగా సర్వేపల్లి



నియోజకవర్గంలో అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న గిరిజన కాలనీలను పామాయిల్ ఫ్యాక్టరీలు దత్తత తీసుకునేలా ప్రయత్నిస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యాపరైన సహకారం ఇచ్చి గిరిజనుల స్థితిగతుల్లో మార్పులు తెచ్చే ప్రయత్నంలో దాతల సహకారాన్ని కోరుతున్నామన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా మేం చేపట్టిన చర్యలకు ఫలితాలు వస్తున్నాయన్నారు. దేవరదిబ్బ గిరిజన కాలనీ చిన్నారులు బడికి వెళ్లడం కోసం ఎస్ఈఐఎల్ (సీల్) కంపెనీ బస్సు ఏర్పాటు చేసిందని, ముత్తుకూరు హైస్కూలును మోడల్ స్కూలుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. రెండు రోజుల్లో నటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మి స్కూలు పరిశీలనకు రాబోతున్నారని, సర్వేపల్లి నియోజకవర్గంలో పరిశ్రమలు నిర్వహిస్తున్న కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను ఈ ప్రాంతానికి ఖర్చు పెట్టాలని కోరుతున్నామన్నారు. పరిశ్రమల కాలుష్యం భరిస్తున్న మా ప్రాంత ప్రజల అవసరాలను తీర్చేందుకు సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని విన్నవిస్తున్నామని తెలిపారు.

## మెట్టప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే మెగా జాబ్‌మేళా

*(మొదటి పేజీ తరువాయి)*

జాబ్‌మేళా ఏర్పాట్లపై ఆర్డీవో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, అధికారులందరితో మాట్లాడుతున్నారని తెలిపారు. కళాశాలల వారీగా పాసై ఖాళీగా ఉన్న డేటాను సేకరిస్తున్నారని, అందరికి జాబ్‌మేళా సమాచారం అందిస్తున్నారన్నారు. ఆత్మకూరులోని సాంకేతిక విద్య పాసై ఖాళీగా ఉన్న యువకులు, ప్రస్తుతం ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు, డిగ్రీ విద్యార్థులందరూ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

## అక్రమ మద్యం కేసులో కాకాణి పోలీస్ కస్టడీకి

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** పొదలకూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విరువూరు గ్రామ సమీపంలోని రైస్ మిల్లులో 2024 సంవత్సరం అక్రమ మద్యం నిల్వలపై నమోదైన కేసులో 9వ నిందితుడైన కాకాణి గోవర్ధన్ రెడ్డికి 2 రోజుల పోలీసు కస్టడీ విచారణకు అనుమతిస్తూ గూడూరు అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్ బివి సులోచన రాణి శనివారం ఉత్తర్వులు చేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు ఈనెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీస్ కస్టడీలో విచారించడానికి కోర్టు అనుమతించింది. తొలుత ఎక్సైజ్ పోలీసులు కోర్టులో దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. ఎక్సైజ్ పోలీసులు తరపున స్పెషల్ పీపీ నిందితుని తరపున వారి న్యాయవాదులు వాదించారు. ఉభయ పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పైఉత్తర్వులు చేశారు. కాగా ప్రస్తుతం కాకాణి గోవర్ధన్ రెడ్డి కోర్టు ఉత్తర్వులతో జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దాం..
## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం !



*(మొదటి పేజీ తరువాయి)*

ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలు గురించి వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ తినడం వల్ల మూగ జీవాలు చనిపోతాయని తెలిపారు. కృత్రిమ బ్యాగులు వాడడం మంచిదని తెలిపారు. అంతకుముందు ప్లాస్టిక్‌ను నిషేధించాలని, దుకాణాల వద్దకు వెళ్లి దుకాణదారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. దానివల్ల కలిగే అనర్ధాలను వివరించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వింజమూరులో డ్రైనేజీ సమస్య అధికమించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులు నాయకులతో మాట్లాడారు. అధికారులు నాయకులు కమిటీగా ఏర్పడి ఏవిధంగా ముందుకుపోవాలో ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా బంగ్లా సెంటర్లోని, చికెన్ దుకాణాలు, మరొక చోటకి మార్చే విధానం కూడా, కమిటీ ద్వారా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ముందుగా ఉప సర్పంచ్ గున్నం సుశీల, సర్పంచ్ సృజన, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వింజమూరు మండల నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, ఆనంగి రమణయ్య, దేగ మధు యాదవ్, బండారు సత్యనారాయణ, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, గువ్వల కృష్ణారెడ్డి, ఎస్.కె ఖాజావలి, వసంతరావు, జయలక్ష్మి, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమేష్, చిన్న రాఘవరెడ్డి, ఇతర నాయకులు అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిడిపిఓ పద్మజా కుమారి, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలి

- మున్సిపల్ కార్మికుల పోరాటానికి మద్దతుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంఘీభావం
- మున్సిపల్ కార్మికులు అడుగుతున్న న్యాయమైన సమస్యలు కోసం సమ్మెలు చేయాల్సి రావడం విచారకరం
- కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం కార్మికుల్ని బానిసలుగా మార్చడం తగదు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ఉదయం సంఘీభావాన్ని తెలియజేశారు. నెల్లూరు సిటీ స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మున్సిపల్ కార్మికులను కలిసి వారి మద్దతును తెలియజేశారు. కార్మికుల ఐక్యంగా పోరాడితే విజయం తప్పక సాధించి తీరుతారని, అంతిమ విజయం కార్మికుల దేనని తెలిపారు. మున్సిపల్ కార్మికుల పోరాటానికి సిపిఎం ఎల్లవేళలా అండగా ఉంటుందని కార్మికులకు భరోసానిచ్చారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి భారీ ర్యాలీ ఏసీ సుబ్బారెడ్డి విగ్రహం సెంటర్, నర్తకి సెంటర్, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడు రోజుల నుండి కార్మికులు విధులు బహిష్కరించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించమని వీధుల్లో తమ నిరసనను తెలియజేస్తూ తిరుగుతుంటే పురపాలక శాఖ మంత్రి నారాయణ ఉత్సవాలలో పాల్గొనడం విచారకరమని అన్నారు. కార్మికులతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు సమయం కేటాయించకపోవడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ విభాగం కార్మికుల జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలు చాకిరీ చేయించుకొని 60 సంవత్సరాలు నిండాయనే నెపంతో ఒక్క రూపాయి కూడా రిటైర్ మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా నిర్ధాక్షణ్యంగా విధులలో నుండి నిలిపివేయడం చట్ట వ్యతిరేకమని అన్నారు. కార్మికులకు గ్రాట్యుటీ,పెన్షన్, వారసులకు ఉద్యోగాలు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో 279 జీవో ప్రకారం కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు సిద్ధమైనప్పుడు కార్మికులు ఐక్యంగా నిలబడి వాటిని ఎదుర్కొని ఆపారని అన్నారు. మరలా వాటిని తీసుకువచ్చి టెండర్లు పిలవడం మంచి పద్ధతి కాదని తక్షణమే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల కింద బానిసలుగా కార్మికులను మార్చే ప్రయత్నాన్ని ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల రైతు సేవ కేంద్రం నందు యూరియాకి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ఒక ఎక రానికి ఒక బస్తా చొప్పున పంపిణి చేశామని వ్యవసాయ అధికారి పి.హిమబిందు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట మండల ఎస్ఐ కాంతి కుమార్ తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరైతే వాహనదారులు మోటార్ వాహన చట్టంను అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వ్యక్తులతో పాటు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్‌లు విధించి వారికి కౌన్సిల్ ఇచ్చారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు. అలా కాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# సూపర్‌సిక్స్ హామీలు అమలుచేసిన కూటమి ప్రభుత్వం



- పేదల్లో సంక్షేమఫలాలతో సంతోషం
- 10వేలకోట్లు 68లక్షల మంది తల్లుల ఖాతాలో జమ
- నిరుద్యోగుల, ఉద్యోగ, ఉపాధికి ప్రత్యేక చర్యలు : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏడాదిలోనే సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసిన ఘనత తమ కూటమిప్రుత్వానిదేనని, తామందిస్తున్న సంక్షేమ ఫలాలతో ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తుందని, 68లక్షలమంది విద్యార్థుల తల్లులఖాతాల్లో 10వేలకోట్ల రూపాయల తల్లికివందనం నిధులు జమ చేశామని, రాష్ట్రంలో అన్నిప్రాంతాలఅభివృద్ధి ఆశయంగా, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా, ఇచ్చిన హామీలు అమలుచేయడంలో అంకితబావంతో తమ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, ప్రజలకు సుపరిపాలన అందించామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆత్మకూరు మండలం బట్టేపాడులో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలతో ఇంటింటా పర్యటించారు. అనంతరం బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. బట్టేపాడు ఎంపిటిసి మెంబర్ డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ తూమాటి ధనుంజయరెడ్డిల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, అట్టహాసంగా నిర్వహించారు. ఇంటింటికెళ్ళి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను వివరించి కరపత్రాలను అందజేశారు. సమస్యలున్నాయా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి ఆనం ప్రసంగించారు. ఎన్నికల సమయంలో, నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రకారం తమ పాలన సాగుతుందన్నారు. పెన్షన్లు గణనీయంగా పెంచి దేశంలో ఏరాష్ట్రంలోలేని విధంగా 4వేలు, 6వేలు, 10వేలు, 15వేలు వంతున వివిదరకాల క్యాటగిరి ప్రజలకు అందజేస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను ఇచ్చామని, తల్లికివందనం పేరుతో విద్యార్థుల తల్లులకు నగదు జమచేశామని, ఐదురూపాయలకే పేదలకు కడుపునింపే అన్నాక్యాంటిన్లను పున:ప్రారంబించామని, మెగా డిఎస్‌సి అమలుచేశామని, తద్వారా 16347మంది ఉపాధ్యాయులను నియమించనున్నామని, పరిశ్రమలు తీసుకురానున్నమని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈనెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకంద్వారా నగదు ఇవ్వనున్నామని, వచ్చే నెల15నుండి మహిళలకు ఉచితబస్‌సౌకర్యం కల్పిస్తున్నామని, అనంతరం ఆడబిడ్డనిధి కార్యక్రమం అమలుచేస్తామని ఆనం వివరించారు. యువతకు ఉద్యోగావకాశాలకోసం పరిశ్రమలు తెచ్చామని, ప్రాజెక్టుల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభించామని, రోడ్ల గుంతలు పూడ్పించామని, అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేస్తున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా అన్నిసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి కోట్లాదిరూపాయల నిధులు సాధించామని, ఇంకా సాధించనున్నామని రామనారాయణరెడ్డి వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే ఈకార్యక్రమాలు విజయవంతంగా ఇచ్చిన మాటప్రకారం నిర్వహించి ప్రజలకు సుపరిపాలన అందించి తొలిఅడుగు వేశామని, ఈ వివరాలను ప్రజలకు వివరించేలా ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ వివరాలను అన్నింటిని తెలుసుకోవాలని ఆనం కోరారు. గత ప్రభుత్వం అమ్మఒడిపేరుతో ఒక్కబిడ్డకే నిధులు జమచేశారని, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి ఇచ్చే పథకంద్వారా కేంద్రప్రభుత్వం 28వేలకోట్లరూపాయలు మంజూరు చేయగా 2వేలకోట్లు కూడా ఖర్చు చేయలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రధానమంత్రిని కలిసి ఈపథకాన్ని రెండేళ్ళు విస్తరింపజేశారని, తద్వారా ఆత్మకూరు నియోజకవర్గానికి 1275కోట్లరూపాయలు రానున్నాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఆగస్టు1,2తేదీల్లో పెద్దఎత్తున మెగాజాబ్‌మేళాను ఆత్మకూరులో నిర్వహించనున్నామని ఆనం పేర్కొన్నారు. బట్టేపాడులో డాక్టర్ తూమాటి శశిధర్:రెడ్డి, తూమాటి ధనుంజయరెడ్డిల ఆధ్వర్యంలో ఎస్‌టికాలనీకి త్రాగునీటికోసం జలజీవన్ మిషన్ నిధులు 52.20కోట్ల రూపాయలతో, ఎస్‌సికాలనీలో 69.62కోట్ల రూపాయలతో పనులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంఖుస్థాపన గావించారు. 22లక్షలరూపాయలతో పూర్తయిన సిమెంటురోడ్లను కూడా మంత్రి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిడివో రఫీఖాన్, ఇరిగేషన్ ఈఈ రవి, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో, ఎంఏవో కిషోర్‌బాబు,వివిద శాఖల అధికారులు, టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి,ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు సుంకరపెంచల చౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, టిడిపి జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, షేక్ గౌస్‌బాషా, తెలుగుదేశం నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి(ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటి వైస్‌చైర్మెన్), తెలుగుదేశం నాయకులు ఇందూరు వెంకట రమణారెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, షేక్‌హయత్‌బాషా, కాపా వెంకట సుబ్బయ్య, మద్దినేని నారాయణ, కొప్పోలు రమణమ్మ, వేల్ల సుమతి, దాసరి మధుసూధనరావు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, చల్లా మాల్యాద్రి, దామినేని పెంచలనరశింహులునాయుడు, ముళ్ళమూరి పెంచలనాయుడు, నాగినేని పెంచలనాయుడు, చంద్రా మల్లికార్జున నాయుడు, మాదాల హజరత్తయ్యనాయుడు, మంతు యానాదిరెడ్డి, సోమవరపు సురేంద్రరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, అధికారులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దామరమడుగులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి నిర్దేశం మేరకు శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు మేజర్ గ్రామ పంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగాన్ని అంతమొందించ డానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. దామరమడుగుగ్రామ పంచాయతీలో హొటల్ల వద్ద చికెన్ షాపుల వద్ద చిల్లర దుకాణాల వద్ద ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లను సేకరించి గ్రామ పంచాయతీకి అప్పజెప్పడం జరిగింది. అదేవిధంగా వారి అంగళ్ళ వద్ద ఒక బ్యాగును డస్ట్ బిన్‌ను ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది. అనంతరం ప్లకార్డులతో బ్యానర్లతో నినాదాలతో దామరమడుగు గ్రామపంచాయతీ పలు వీధులలో, జంక్షన్ లలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నెల్లూరు డివిజినల్ పంచాయతీ అధికారి, డాక్టర్ పుట్టా రమణయ్య, బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీవో, ఎం.నారాయణరెడ్డి, దామరమడుగు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, దామరం మడుగు బిట్- టు కార్యదర్శి షబానా, లైన్ డిపార్ట్మెంట్ల నుండి వచ్చిన సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట

- నియోజకవర్గంలో తల్లికి వందనం ద్వారా 32,749 మంది తల్లులకు లబ్ది
- దీపం కనెక్షన్ ద్వారా 42,383 మంది అక్క చెల్లెమ్మలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం
- నియోజకవర్గంలో 39,464 మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా ప్రతినెల పింఛన్లు పంపిణీ
- జలదంకి మండలం చామదల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని జలదంకి మండలం చామదల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం టిడిపి మండల యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలం, గ్రామ నాయకత్వంలో, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారధ్యంలో, ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవ రాహిత్యంతో సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న వాలంటరీ వ్యవస్థను రద్దు చేసినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం, పంచాయతీ సిబ్బందితో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా తల్లులు ఖాతాలకు నేరుగా 13 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా ఒక్క విద్యార్థికి కాకుండా ఇంట్లో ఎంతమంది చదువు తుంటే అంతమందికి 13,000 అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. నియోజకవర్గంలో 32,749 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తించిందని తెలిపారు. వీరు కాకుండా ఒకటవ తరగతి పదవ తరగతి చదివిన విద్యార్థులకు, వర్తించాల్సి ఉందన్నారు. వీరందరి తల్లుల ఖాతాలకు నేరుగా 13,000 వంతన జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 39,464 మందికి ప్రతినెల ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ లేకుండానే పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను నియోజకవర్గంలో ప్రతినెల ప్రభుత్వం ద్వారా 17 కోట్ల 64 లక్షల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అందజేయడం జరుగుతుంది న్నారు. దీపం కనెక్షన్ ద్వారా నియోజకవర్గంలోని 42,383 మంది ఆడ పడుచులకు ఏడాదిలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇవి కాకుండా ఈ నెల నుండి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పేరుతో మూడు విడతలుగా ఏడాదికి 20వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడత వేలు రెండో విడత 6వేలు మూడో విడత 8వేల రూపాయలు అందజేయడం జరుగుతుంద న్నారు. ఆగస్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లావ్యాప్తంగా తిరిగేం దుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అంది స్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**కావలి, మేజర్‌న్యూస్ :** భారతి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదే శాల మేరకు ప్రతినెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అధ్యాపకులు అధ్యాపక ఇతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ప్లాస్టిక్ నిర్మూలనకు సంబంధించిన నినా దాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి కళాశాల గ్రంధాలయం లో సమావేశమై స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం ద్వారా వచ్చే అనర్ధాల గురించి తెలిపారు. అదే విధంగా జువాలజీ విభాగాధిపతి రమణా రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ లోనే రకాల గురించి, నిత్య అవసరాలకు అను గుణంగా ప్లాస్టిక్‌ను ఏ విధంగా ఉపయోగించాలో తెలియజేశారు. ప్లాస్టిక్ ని నివారించడం వలన పర్యావరణ కాలుష్యాన్ని తొలగించి జీవన ప్రమా ణాలను పెంచవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వాడుట ద్వారా కలిగే సముద్ర కాలుష్యం వలన జలచరాలకు ముప్పు వాటిల్లుతుందని రాబోయే తరం వారికి కూడా ఆటంకంగా ఉంటుందని తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర, సిబ్బంది ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, మిగిలిన విద్యా ర్థులందరూ కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మల్యాద్రి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఈ నాగేశ్వరరావు, అయూబ్ కాన్ అధ్యాపక అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్వదయ రెక్టార్ వినయ్ కుమార్ రెడ్డి జేబీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి




**కలువాయి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలువాయి మండలంలో ప్రతి మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో హై స్కూల్ విద్యార్థులు అందరూ ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ర్యాలీ నిర్వహించారు కలువాయి బస్టాండ్ నందు మానవహారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి అంగడికి తిరిగి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడ వద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ ఎంపీడీవో జీవీ రమేష్ బాబు మాట్లాడుతూ కలువాయి మండలంలో ప్రతి గ్రామపంచాయతీని సింగల్ యూస్ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.శేషగిరి బాబు, మండల ప్రజా పరిషత్ సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు అబ్బాస్ అలీ, పంచాయతీ కార్యదర్శి ఎన్.సుధాకర్, ఉపాధ్యా యులు పెంచల పుల్లయ్య, మల్లికార్జునరెడ్డి, ఏపీవో సునీల్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్, ఎంసిఓ జి.వినయ్ కుమార్, విద్యార్థులు, పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యతకు ప్లాస్టిక్ పెనుముప్పు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ సమతుల్యతకు ప్లాస్టిక్ పెను నొప్పిగా తయారైందని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల డీన్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛంద్ర దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే థీమ్ కింద విద్యార్థిని విద్యార్థులతో కలసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు వస్తున్నాయని వాటిని వినియోగించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. యూరప్ లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేస్తున్న విధానాలను వివరించారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ చేయడం, ప్యాకింగ్ చేయడం అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేయడం సాధ్యపడుతుందని చెప్పారు. పౌరులు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం సైతం ప్లాస్టిక్ రీసైకిల్ చేసే యూనిట్లను నిర్వహించే వారికి ప్రత్యేక రాయితీలను కల్పిస్తోందని అన్నారు. ప్రజల వైఖరి, ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతరం మార్పుకు మూలకంగా మారాల్సిన అవసరాన్ని వివరించారు.

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణానికి ఎదురవుతున్న సమస్యలను, ప్లాస్టిక్ రహిత అలవాట్లు సృజనాత్మకత పరిష్కారాలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో కళాశాల ఆవరణలో ఉన్న ప్లాస్టిక్కు సేకరించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. 'సేవ్ ఎన్విరాన్మెంట్-బ్యాన్ ప్లాస్టిక్' అని నినదించారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది ప్రొఫెసర్ రఘునాథ రెడ్డి డాక్టర్ కిషన్ తేజ మునీర్ భాష వెంకటేశ్వర్లు రమణ బోధ నేతర సిబ్బంది రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సైదాపురం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమాన్ని డాక్టర్ శ్రావణి, డా". జనార్ధన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను శు భ్రపరచడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో శనివారం ప్రతి ఒక్కరూ పరిసరాలను. ఇంటి పరిసరాలను. వీధులను శు భ్రపరచినట్లయితే గ్రామీణ ప్రాంతాలు స్వచ్ఛంగా శుభ్రంగా ఉంటాయని దీనివలన మనం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సొరకాయలశెట్టి, హెల్త్ సూపర్వైజర్ జె.పద్మ, సిహెచ్. శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖలో జరిగే తలసేమియా రన్‌కు సంఘీభావంగా 2కే వాక్

**కావలి, మేజర్‌న్యూస్ :** శనివారం విశాఖపట్నంలో తలసేమియా భాదితులకు కోసం యన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి నిర్వహిస్తున్న 10కె రన్‌కు సంఘీభావంగా కావలి పట్టణంలో వైద్యులు, రొటేరియన్లు, రెడ్‌క్రాస్ సభ్యులు '2కె సంఘీభావ నడక 'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తలసేమియా డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో బీపీయస్ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారి శ్రీధర్ జండా ఊపి ప్రారంభించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ.. పుట్టుకతోనే వచ్చే తలసేమియా, సికిల్ సెల్ అనిమియా వ్యాధులు ఉన్న చిన్నారుల కోసం విద్య, వైద్యేతర సామాజిక సంస్థలు, కార్యకర్తలు మేమున్నామని ముందుకు రావడం అభినందనీయం, హర్షణీయం అని అన్నారు. అనంతరం ఆయన ర్యాలీలో కొంతదూరం నడిచారు. 2కె వాక్‌లో ఐయంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె సుబ్బారావు, డాక్టర్ గోపి, రోటరీ క్లబ్ ఏ రమేష్ రెడ్డి, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ టి రమ్య, తలసేమియా డే కేర్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ పి శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబు, శ్రీలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరెస్పాండంట్ డాక్టర్ కె.మాధవరెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, మాజీ కౌన్సిలర్ సురే మదన్ మోహన్‌రెడ్డి తదితరు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ నడకలో భాగంగా ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి తలసేమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి సతీమణి నారా భువనేశ్వరి యన్టిఆర్ ట్రస్ట్ ద్వారా గత కొద్ది సంవత్సరాలనుండి తలసేమియా చిన్నారుల ప్రాణాలు కాపాడడం కోసం పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా శనివారం



విశాఖపట్నంలో 10కె రన్, సంగీత విభావరి నిర్వహిస్తున్నారని, వారి కార్యక్రమాలకు సంఘీభావంగా నిర్వహించిన 2కె వాక్ అనూహ్యమైన స్పందన వచ్చిందని అన్నారు. రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాములూరు శ్రీధర్ మాట్లాడుతూ.. తమ ఆసుపత్రిలో తలసేమియా బాధిత చిన్నారులకు ఉచిత వైద్యం, రక్త మార్పిడి, మందులు, పౌష్టిక ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఈ సేవలను అవసరమైనవారు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వైద్యులు డాక్టర్ నళినిపద్మ, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ ప్రియాంక, ఐయంఏ ప్రముఖులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ప్రవీణ్, కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు మద్దుల నరసింహారావు,జె మనోహర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, జి మనోరమ, ఇలింద్ర శ్రీవాణి, బీదా లక్ష్మీనంద, బెజవాడ ప్రసన్నకుమార్, యన్ ప్రవీణ్, కలికి శ్రీహరి రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్లు గాదిరెడ్డి హరనాథ్, పి సాయికుమార్, జెవివి నాయకులు తోట వెంకటేశ్వర్లు, కల్లయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు కెవి రత్నం, శ్రీ లక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు, రక్తకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ సముదాయ సమావేశాలు..

# విద్యార్థుల భవిష్యత్‌కు పునాది



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** క్లస్టర్ సముదాయవిద్యార్థుల భవిష్యత్‌కు పునాది అని మండల విద్యాశాఖ అధికారి–2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఉదయగిరి క్లస్టర్ సముదాయ సమావేశంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన క్లస్టర్ సముదాయ సమావేశాలలో ఎక్కువ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం వలన విద్యార్థులకు సులభరీతిలో ఎలా బోధించాలి, విద్యార్థులలో అంతర్గతంగా దాగిన నైపుణ్యాలను ఏ విధంగా రాబట్టాలి, లో కాస్ట్ నో కాస్ట్ బోధన అభ్యసన సామాగ్రిని ఏ విధంగా తయారు చేయాలి, ఎక్కువమంది ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం వలన తమ తమ బోధన అనుభవాలను పంచుకోవడం వలన క్లస్టర్ సముదాయ సమావేశాలు విద్యార్థులకు విజ్ఞాన భాండాగారాలుగా తయారవుతాయని తెలియజేశారు. ఈ సమావేశంలో ఉదయగిరి క్లస్టర్ సముదాయ చైర్మన్ షేక్ షరీఫ్ జిల్లా ఉన్నత పాఠశాల ఉదయగిరి బిసి ఉర్దూ ప్రధానోపాధ్యాయురాలు షేక్ నూర్జహాన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ఇనమడుగు ప్రభుత్వ వైద్యులు డా కరుణాకర్, అతని వైద్య శిబ్బంది ఇనమడుగు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ కార్యాచరణలో ప్రకటించిన విదంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషెదిస్తు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధ్యార్థులకు ప్లాస్టిక్ రకాలు ఏవి వాడోచ్చు ఏవి వాడకూడదో తెలుపుతు సింగిల్ ప్లాస్టిక్ వాడకము వల్ల పర్యావరణం ఎలా కలుషితమై అటు పర్యావరణం తద్వార మనిషి ఆరోగ్యం, జీవకోటి ప్రాణాలకు ముప్పు ఎలా కలుగుతుందో వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక ఈరోజు నెర్చుకున్న మంచి విషయాలను ఆచరిస్తె అంతా మంచి జరగడమె కాదు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు.

## నిర్వహించిన హెూమియోపతి వైద్యులు కరుణాకర్

పర్యావరణాన్ని పరిరక్షించె బాధ్యతను ఈరోజు నుండి తీసుకోవాలని డా కరుణాకర్ విధ్యార్థులకు పిలుపునిచ్చారు. అలానె విధ్యార్థులు, ఉపాధ్యాయులు అక్కడ ఉన్న ప్రజలు చేత స్వచ్ఛాంధ్ర ప్రతజ్ఞను చేపించారు. చెయ్యడమె కాదు ఈరోజు నుండి విధిగా ఆచరించాలని, మీ ఇంటిలోని అందరిచెత అచరింపచెసెలా చైతన్యవంతులను చెయ్యాలని సూచించారు అలానె విధ్యార్థులను ర్యాలిగా స్లోగన్స్ పలుకుతు ఇనమడుగు వీదుల్లో తిరుగుతు అందరిని చైతన్యపరిచారు ప్లాస్టిక్ వాడకం వద్దు, ప్లాస్టిక్ పట్ల ఆకర్షణ వద్దు పర్యావరణాన్ని ప్రేమిద్దాము మనం ఆరొగ్యంగా ఆనందంగా జీవిద్దామని పలికించారు. అంతెకాకుండా సిబ్బందితో కలసి వైద్యపరిసరాలను శుభ్రముగా ప్లాస్టిక్ రహితంగా ఉంచుతు అక్కడికి వచ్చిన రోగుల చేత సిబ్బంది చేత ప్రతిజ్ఞ చెపించారు అక్కడి ప్రజలకు కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గితె శరీరానికి వ్యాయమం అలవాటు అవుతుంది లేదంటె ప్లాస్టిక్ వాడకముతో మనుషులు సోమరిగా తాయరౌతున్నారని తద్వార బిపి షుగరు వస్తున్నాయని అలారాకుండా ఉండాలన్నా, పర్యావరణ కాలుష్యము తగ్గి అందరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలంటె ప్లాస్టిక్ వాడాకాన్ని నిషెదించాలని డా కరుణాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా కరుణాకర్ వైద్యసిబ్బంది కాంపౌండర్ బాష, ఎంఎన్ఓ రామక్రిష్ణ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇనమడుగు ఉపసర్పంచి, ప్రజలు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో పారిశుధ్యం పడకేసింది గ్రామాల్లోని తడి, పొడి, చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డులో వేయాల్సి ఉండగ గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కకి పారవేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామ ప్రజలకు పాదాచారులకు పందులు, వ్యర్థలు వాటి వల్ల హాని తలపెట్టే ప్రమాదం ఉందని స్థానిక గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలో మురికి కాలువలను సైతం శుభ్రం చేయడం లేదన్నారు. దీంతో ఈగలు దోమలు వాలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యలు పునరావృతం కాకుండా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ప్రజలు అధికారులను కోరారు.

# నేడు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి శాకంబరి అలంకారం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో ఆషాఢమాసం సందర్భంగా తేది 20-7-2025 ఆదివారము ఉదయం 07.00ల నుండి ఆలయ ప్రాంగణములో పలురకములైన కూరగాయలు, పండ్లతో విశేషంగా శాకాంబరి అలంకారము, పూజా కార్యక్రమములు అత్యంత వైభవంగా జరుగును అని సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అరవ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కావున భక్తులెల్లరు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# విద్యార్థినీలు భవిష్యత్ సవాళ్లపై అవగాహన కలిగి ఉండాలి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యార్థినీలు మహిళా చట్టాలు, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండి భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కే.సిహెచ్ రామారావు తెలిపారు. నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఆదేశాల మేరకు శనివారం నగరంలోని చైతన్యపురి శ్రీ పద్మావతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు మహిళలపై జరిగే భౌతిక దాడులు, లైంగిక దాడులు, ఫోక్సో యాక్ట్, శక్తి యాప్, మానవ అక్రమ రవాణా మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు బాల బాలికల సంరక్షణే ధ్యేయంగా పోలీసు శాఖ పనిచేస్తుందని, ఎవరైనా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా, అగౌరవంగా అమర్యాదగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలు చేత ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన కు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ



కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ సీఐ సి.హెచ్. కృష్ణారెడ్డి, ఎస్సై భాస్కర బాబు, ఏహెచ్టియు ఏఎస్ఐ వై.శ్రీహరి, శక్తి టీం సభ్యులు, నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బట్టేపాడులో 1.43కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడులో 1.43కోట్ల రూపాయలతో వివిద అభివృద్ధిపనులకు రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శుక్రవారం రాత్రి గ్రామంలో ఎంపిటిసి సభ్యులు డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ తూమాటి ధనుంజయరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలోతొలిఅడుగు కార్యక్రమం సందర్భంగా మంత్రి అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ఆవిష్కరించారు. 22లక్షల రూపాయలతో నిర్మాణాలు పూర్తయిన నాలుగు సిమెంటురోడ్లను మంత్రి ఆనం ప్రారంభించారు. ఎస్‌టికాలనీలో 52.20లక్షలరూపాయలతో ఏర్పాటు కానున్న జలజీవన్ మిషన్ త్రాగునీటి పధకానికి, ఎస్‌సికాలనీలో 69.62 కోట్లతో ఏర్పాటుకానున్న తాగ్రునీటి పధకానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈనిధులతో అందరికీ పెన్నానదినుండి త్రాగునీరు లభిస్తుందని, ప్రతి ఇంటికి కొళాయి లభిస్తుందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిడివో రఫీఖాన్, ఇరిగేషన్ ఇ.ఇ రవి, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో, ఎంఏవో కిషోర్‌బాబు,వివిద శాఖల అధికారులు, టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంధ్రారెడ్డి, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి,మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు సుంకరపెంచలచౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, టిడిపి జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, షేక్ గౌస్‌బాషా, తెలుగుదేశం నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి (ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటి వైస్‌చైర్మెన్), తెలుగుదేశం నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, షేక్‌హయత్‌బాషా, కాపా వెంకటసుబ్బయ్య, మద్దినేని నారాయణ, కొప్పోలు రమణమ్మ, వేళ్ల సుమతి, దాసరిమధు సూధనరావు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, చల్లా మాల్యాద్రి, దామినేని పెంచలనరశింహులు నాయుడు, ముళ్ళమూరి పెంచలనాయుడు, నాగినేని పెంచలనాయుడు, చంద్రా మల్లికార్జుననాయుడు, మాదాల హజరత్తయ్య నాయుడు, మంతు యానాదిరెడ్డి, సోమవరపు సురేంద్రరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, పలువురు అధికారులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలను వెంటనే పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ఆత్మకూరులో కూడా సిఐటియు అనుబంధ మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మె శనివారానికి 3వరోజుకు చేరకొని కొనసాగుతోంది. వారంతా మున్సిపల్ కార్యాలయం ఎదుట స్థానిక సిఐటియు, సిపిఎం, అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘ నాయకులతో కలిసి శిబిరంలో బైఠాయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 3రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందున తాము కూడా ఆత్మకూరులో సమ్మెకు నిర్ణయించామన్నారు. జివోనెంబర్ 36ప్రకారం మున్సిపల్ కార్మికులకు ఇచ్చే 21వేలరూపాయల వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగవిరమణ వయోపరిమితి 60నుండి62 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు వీధిదీపాలు, వాటర్‌సరఫరా, పబ్లిక్‌హెల్త్ విభాగాల్లో పనిచేస్తున్నారని, వారు సమ్మె చేస్తున్నందున ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. మున్సిపల్‌శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చొరవతీసుకోవాలని వారుకోరారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వసంక్షేమ పధకాలను కార్మికులకు వర్తింపజేయాలని, 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా 5లక్షలనుండి 7లక్షలకు పెంపు, తదితర హామీల జివోను విడుదలచేయాలని వారు కోరారు. చట్టబద్దమైన సెలవులు అమలు చేయాలని, ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, క్లాబ్‌డ్రేవర్లకు జివో 36ప్రకారం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, మున్సిపల్ కార్మికనాయకులు జి.నాగేంద్ర, గురవయ్య, దేవరపాటి చిన్నబాబు, రిజ్వాన్, ఇంజనీరింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శనివారం మున్సిపల్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకుగాను అందరూ తమవంతుగా సహకారమందించాలని కమీషనర్ గంగాప్రసాద్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు కోరారు. ప్రజలకు అవగాహనకల్పించేలా బ్యానర్లు, ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. తమ ఇళ్లలోని వ్యర్థాలు, చెత్తను మున్సిపాలిటి వాహనాలకు అందించాలని, ఎక్కడబడితే అక్కడ వేయరాదని వారు కోరారు. ఖాళీస్థలాల్లో కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వారు సూచించారు. అందరూ వ్యక్తిగత,





పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఏమాత్రం ఈవిషయంలో నిర్లక్ష్యం చేయరాదని వారు సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధమన్నారు. ప్లాస్టిక్‌కవర్లను ఎక్కడబడితే అక్కడ వేయరాదని, వాటిని వాడరాదని కోరారు. ప్లాస్టిక్ బ్యాగులు, కవర్లతో అనేక అనర్ధాలుంటాయని వారు పేర్కొన్నారు. అందరూ విరివిగా అవకాశం ఉన్నచోట్ల మొక్కలు నాటిపెంచాలని, తద్వారా ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. వాతావరణ సమతుల్యత ఉంటుందని, సకాలంలో వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్లపడియలో సుపరిపాలనలో తొలిఅడుగు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్లపడియ పంచాయతీ గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాలు, కాలనీల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా. ఏడాది పాలన ఏలా ఉందని ఆరా తీసి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాలనపై ప్రజంతా సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాడ కొప్పు మాల్యాది నరసింహుల నాయుడు, ఉప్పు కోనయ్య, దుద్దుకూరి రమణయ్య, పాపయ్య, అనిల్, గోపి, మల్లికార్జునలు పాల్గొన్నారు.

## సాగరంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అనంతసాగరం మండల కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ గురించిన అవగాహన కార్యక్రమం, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించబడినది. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో ప్లాస్టిక్ కవర్లను వాడవద్దు గుడ్డ సంచులే ముద్దు, ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరం అంటూ నినాదాలు చేస్తూ పాఠశాల విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా గ్రీన్ అంబాసిడర్లకు అందజేసి ఎస్‌డబ్ల్యూ పిసి కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి గ్రామస్తులు అందరూ సహకరించాలని కోరారు. ప్రతి షాపు యజమానులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, ప్రతి షాపు ముందు తడి చెత్త పొడి చెత్త విడివిడిగా డస్ట్ బిన్లలో ఏర్పాటు చేసుకుని గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని అధికారులు సూచించారు. ప్లాస్టిక్ వినియోగము వలన క్యాన్సర్ వంటి జబ్బులు రావడానికి అవకాశం ఉందని, అదేవిధంగా పంట కాలువలు, గ్రామాలలోని సైడ్ డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేర్కొనిపోయి పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని వాటి వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, పంచాయతీరాజ్ ఏఈ, ప్రజా ప్రతినిధులు ప్రజలు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో గృహ నిర్మాణాలను పరిశీలన : ఎంపీడీఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ పథకంలో భాగంగా చేపడుతున్న పక్కా గృహ నిర్మాణాలను ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ శనివారంకొత్తపల్లి గ్రామపంచాయతీలోని వడ్డి పాలెంలో పరిశీలించారు. ఈ సందర్భంగాఎస్ టిఎస్‌సి కుటుంబాలు నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎస్టీ లబ్ది దారులకు 70వేల రూపాయలు, ఎస్సీ లబ్ధిదారులకు 50వేల రూపాయలు అదనపు సహాయాన్ని అందజేసినందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా సూచించారు. పొదుపు గ్రూపులో ఉన్న సభ్యులకు గ్రూపుల నుండి 35వేలు రుణ సదుపాయం కల్పించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు 12 గృహాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నందున వాటిని పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని 11 రైతు సేవా కేంద్రాలకు 198 మెట్రిక్ టన్నుల (4400) యూరియా బస్తాలు పంపిణీ చేశామని అనంతసాగరం మండలం వ్యవసాయ అధికారి శైలజ కుమారి శనివారం తెలిపారు. మండలంలోని సాగు విస్తీర్ణం వరి పంట 5125 ఎకరాలు, వేరుశనగ పంట 270 ఎకరాలు, సజ్జ పంట 73 ఎకరాలు, పెసర పంట పది ఎకరాలు, మినుము పంట 3 ఎకరాలు ఈ పంటలకు 170 మెట్రిక్ టన్నుల సరిపోతుందని తెలిపారు. సహకార సంఘం సొసైటీ ద్వారా 3200 బస్తాలు యూరియా అందించడం జరిగిందని తెలిపారు. పంటలు సాగు చేసే రైతులు యూరియా అధిక మోతాదులో కాకుండా 35 కిలోల వంతున వారికి మూడు దపాలకు 105 కిలోలు ఎకరానికి వేసుకోవాలని తెలిపారు.

# వీఎస్‌యూలో 'ఒక చెట్టు-అమ్మకు అర్పణ' కార్యక్రమం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయిలో చేపడుతున్న 'ఒక చెట్టు – అమ్మకు అర్పణ' కార్యక్రమం కింద కాకుటూరు గ్రామంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ప్రాంగణంలో వృక్షారోహణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సెల్, నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకె), సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కె.సునీత మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, వాలంటీర్లు చేస్తున్న భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఉదయ శంకర్ అల్లం సమన్వయకర్తగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్డెన్ వరల్డ్ తరఫున నవీన్ రెడ్డి, శివాజీ యూత్ ఫౌండేషన్ తరఫున డా.ఎం.భాస్కర్ నాయుడు, నాగమణి మొక్కలను దాతృత్వంగా అందించారు.వృక్షారోహణలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ విజయ ఆనంద కుమార్‌బాబు, డా.హనుమరెడ్డి, డా వెంకట్రాయులు, డా. కె.విద్యా ప్రభాకర్, డా. ఎస్.బి.సైనాథ్, డా.జి.మేరీ సందీపా, డా ఎ.ప్రవీణ్, డా. జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని వీఎస్‌యూను హరితవనంగా తీర్చిదిద్దేందుకు తమ సహకారం అందించారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి డా. ఎ.మహేంద్ర రెడ్డి, టపాస్ ఫౌండేషన్ (న్యూఢిల్లీ) ప్రతినిధి శ్రీ స్నేహదీప్ బిస్వాస్, బజాజ్ ఫైనాన్స్, కె.వి.ఎస్. కార్తిక్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో పని చేస్తున్న తీరుకు ఈ కార్యక్రమం నిదర్శనం అయ్యింది.

# కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట



## నియోజకవర్గంలో తల్లికి వందనం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని వింజమూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మండలం, గ్రామ నాయకుల నాయకత్వంలో, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారథ్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన అనుభవ రాహిత్యంతో సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న వాలంటరీ వ్యవస్థను రద్దు చేసినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం, పంచాయతీ సిబ్బందితో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాలకు నేరుగా 13వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా ఒక్క విద్యార్థికి కాకుండా ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి 13వేలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. నియోజకవర్గంలో 32,749 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తించిందని తెలిపారు. మీరు కాకుండా ఒకటవ తరగతి పదవ తరగతి చదివిన విద్యార్థులకు, వర్తించాల్సి ఉందన్నారు. వీరందరి తల్లుల ఖాతాలకు నేరుగా 13,000 వంతన జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 39,464 మందికి ప్రతినెల ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ లేకుండానే పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను నియోజకవర్గంలో ప్రతినెల ప్రభుత్వం ద్వారా 17కోట్ల 64లక్షల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అందజేయడం జరుగుతుందన్నారు. దీపం కనెక్షన్ ద్వారా నియోజకవర్గంలోని 42,383 మంది ఆడపడుచులకు ఏడాదిలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇవి కాకుండా ఈ నెల నుండి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పేరుతో మూడు విడతలుగా ఏడాదికి 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడత 6వేలు రెండో విడత 6వేలు మూడో విడత 8వేలు రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లావ్యాప్తంగా తిరిగేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎస్ సుజనా ఉప సర్పంచ్ గున్నం సుశీల మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి జూపల్లి రాజారావు చేట్రోలు వసంతరావు ఎమ్మెస్ నాయుడు కోడూరు నాగిరెడ్డి వాసు నాయుడు ఆనంగి రమణయ్య దేగ మధు యాదవ్ బందారు సత్యనారాయణ పాములపాటి మాల్యాద్రి దొరస్వామి నాయుడు గువ్వల కృష్ణారెడ్డి షేక్ ఖాజావలి నూతలపాటి జయలక్ష్మి దాట్ల కృష్ణారెడ్డి దాట్ల రమేష్ చిన్న రాఘవరెడ్డి సిడిపిఓ పద్మజాకుమారి అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది ఉపాధ్యాయ బృందం ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సిబ్బందికి ముగిసిన శిక్షణ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంపై గత మూడు రోజులుగా ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని వీఏఏలు, వీహెచ్ఏలు, ఏఈవోలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి జరుగుతున్న శిక్షణ కార్యక్రమం శ నివారంతో ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజు స్థానిక రైతుసేవా కేంద్రం–1లో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రవిచంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం వల్ల కలిగే అనర్థాలను, భవిష్యత్తులో తలెత్తే ఇబ్బందులను రైతులకు వివరించాలన్నారు. సిబ్బందికి కేటాయించాలని లక్ష్యాలను అధిగమిం చాలని తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పీ.చెన్నారెడ్డి, మాస్టర్ ట్రైనర్ కె.రామ్మోహన్రావు, వ్యవసాయాధికారులు రామ్మోహన్, మదన్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జమ్మలపాలెం పెట్రోలు బంకు ఎదుట కావలి ఉదయగిరి రోడ్డుపై శనివారం సాయంత్రం జరిగిన యాక్సిడెంట్లో బుడంగుంటకు చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కావలి నుంచి జలదంకి వైపుకు వెళ్తున్న కారును మోటార్ సైకిల్ ఢీకొంది. కారు ఒక్కసారిగా పెట్రోల్ కోసం పెట్రోల్ బంకు కు టర్నింగ్ తిరగడంతో వెనుక వైపు వస్తున్న మోటార్ సైకిల్ ఒక్కసారిగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో బుడంగుంట గ్రామానికి చెందిన శెట్టిపల్లి వివేక్, పోతిపోగు మాతయ్యలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స కోసం కావలికి తరలించారు. కారు డ్రైవర్ కు కానీ, కారులో ఉన్న వారికి కానీ ఎలాంటి ప్రమాదం లేదు. జలదంకి ఎస్ఐ లతీఫున్నీసా కేసు నమోదు చేశారు.

# పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పోలీస్ స్టేషన్లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఎస్ఐ వీర ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిచే స్టేషన్ పరిసరాలను స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచారు అలాగే స్టేషన్లో ఉన్న మొక్కలను పాదుల తల్లి నీరు పట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే సమాజం పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యం ప్రభావిల్లుతుందని ఆయన అన్నారు పరిసరాలు కలుషితం కాకుండా చూసుకోవడానికి మనందరం కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గ కార్యదర్శిగా మంచాల కొండలరావు ఎంపిక




**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొండాపురంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గ సిపిఐ మూడవ మహాసభ శనివారం మంచాల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మంచాల కొండల రావును నియోజకవర్గ కార్యదర్శిగా ఎంపిక చేశారు. అనంతరం దామ అంకయ్య మాట్లాడుతూ.. దేశంలో సిపిఐ చొరవతోనే భూ సంస్కరణ చట్టం, బ్యాంకుల జాతీయకరణ జరిగాయని అన్నారు. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరిన మొదటి పార్టీ సిపిఐ అని తెలిపారు. కేంద్రానికి లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ కూడా ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. లక్షా నలభై ఎనిమిది కోట్ల రూపాయల ఆస్తులు కలిగిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను కేవలం రూ.32 కోట్లకు కార్పొరేట్ సంస్థలకు అప్పగించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి మాలకొండయ్య జ్యోతి ఆనందరావు తోక వెంకటేశ్వర్లు దుర్గ బాబు కే.నాగరాజు తదితరులు ఉన్నారు.

# హామీలు నెరవేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఇచ్చిన హామీలు నెరవేస్తున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం దమ్మాయి గ్రామంలో సుపరి పాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక పార్టీ నాయకులు నరసారెడ్డి ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఇచ్చిన హామీలు అమలు గురించి తెలియజేశారు. అపూర్వమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు రమేష్ కుమార్, సన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, అబ్దుల్ షఫీ ఉల్లా, ఏడుకొండలు, అలిముత్తు, దండు శ్రీనివాసులు, అన్ని గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ వస్తువులనే వినియోగించండి

## 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర'లో అందరూ భాగస్వాములు కండి : కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమం నిర్వహణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' అంశంపై శనివారం నాడు కొత్త కాలువ సెంటర్, డీజీపీ కళ్యాణమండపం, విబిఎస్ హై స్కూల్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, అయ్యప్ప గుడి, డైకాస్ రోడ్ గౌతమ్ రెడ్డి విగ్రహం కూడలి, ఈ.ఎస్.ఆర్.ఎం స్కూల్, మహబూబ్ ఖాన్ పార్క్, నర్తకి సెంటర్, పి.ఎం.ఆర్ స్కూల్, సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ సంతపేట రోడ్డు, జనార్దన్ రెడ్డి కాలనీ నాలుగు రోడ్ల కూడలి ప్రాంతాలలో వివిధ విభాగాల ఉన్నతాధికారుల నేతృత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. చిల్డ్రన్స్ పార్క్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి కమిషనర్ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరుగుతున్న హాని గురించి ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలు, రవాణా, నిల్వ తదితర అన్ని అంశాలపై కఠిన చర్యలను అమలు చేయనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. ప్రత్యేక బృందాల ద్వారా దుకాణాలు, గోదాములు, తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులను నిర్వహించి భారీ జరిమానాలు విధించనున్నామని, కొన్ని ప్రత్యేక సందర్భాలలో చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి నెల మూడో శనివారం చేపడుతున్న 'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై 'స్వచ్ఛ నెల్లూరు' సాకారానికి కృషి చేద్దామని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ శేషగిరిరావు, ఎడి హార్టికల్చర్ నరసింహా రావు, మెప్మా పిడి లీలారాణి, హెల్త్ ఆఫీసర్ చైతన్య, నగరపాలక సంస్థ సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపేద్దాం - పర్యావరణాన్ని రక్షించుకుందాం




- పచ్చదనం పెంచండి పరిశుభ్రత పాటించండి
- ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు డ్రైనేజీ కాలువలలో వేయవద్దు
- అపరిశుభ్ర వాతావరణమే అనారోగ్య సమస్యలకు కారణం
- స్వయంగా పారపట్టి గుంతలు తీసి చెట్లు నాటిన చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వియోగంతో పర్యావరణం విధ్వంసంతోపాటు ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగిస్తే కలిగే అనర్ధాలపై బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించిన భారీ ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఎల్ఎన్ఆర్ స్కూల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పచ్చదనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఆమె పార పట్టి గుంతలు తీసి చెట్లునాటారు. అనంతరం బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఇంటికో చెట్టు నాటాలని కోరుతూ ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగిస్తే జరిగే అనర్ధాల గురించి వివరించారు. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు లాంటి వ్యర్ధపదార్ధాలు డస్ట్ బిన్స్ మాత్రమే వేయాలని కోరారు. ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్ధ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె పట్టణ ప్రజలకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్ధ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ, కౌన్సిలర్లు బెలూం మల్లారెడ్డి, తాళ్ల వైష్ణవి, రాచూరి సత్యం, పుట్ట లక్ష్మీకాంతమ్మ, జూగుంట కళ్యాణ్, రాష్ట్ర చేనేత డైరెక్టర్ తాళ్ల స్వామి, ఏఇ పూజిత, వెంకటేష్, మెప్మా సీఈఓ నర్మద, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేత



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని గానికి పెంట పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి వాగు పోరంబోకును కొండాపురం గ్రామానికి చెందిన మెంట సుధాకర్ ఆక్రమించాడని స్థానిక సర్పంచ్ మంచాల మల్లికార్జున వీఆర్వోకు తహసిల్దారుకు ఫిర్యాదు ఇవ్వడంతో తహసిల్దార్ సర్వేను పంపించి ప్రభుత్వ భూమిని సర్వే చేపించాడు దీనితో ఆ భూమిని సర్వేర్ ప్రభుత్వ వాగు పోరంబోకు స్థలంగా గుర్తించారు. తహసిల్దార్ ఆదేశాల మేరకు శనివారం ఆ స్థలంలో ప్రభుత్వ భూమి ఎవరు ఇందులోకి రాకూడదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఐదు నిమిషాల్లోనే ఆ భూమిని ఆక్రమించిన వ్యక్తి ఫ్లెక్సీలను చించి పారేశారు. అటుగా వెళుతున్న మండల ప్రజలు అధికారులు ఏ చర్య తీసుకుంటారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

## పి4 నీడ్ అసెస్మెంట్ సర్వేపై అవగాహన



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ నందు కమిషనర్ నందన్ వార్డ్ అడ్మిన్స్ సెక్రటరీలతో పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే గురించి అవగాహన కల్పించి పి4 మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కువ మంది మార్గదర్శకులు ఉండాలని తెలియజేశారు. కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ మాధురి సెక్రటరీ శ్రీలక్ష్మి స్వర్ణాంధ్ర 2047 నెల్లూరు సిటీ విజన్ టీం, వార్డ్ అడ్మిన్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్థలాల్లో అక్రమ

## నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

- వాగులో అక్రమ కట్టడాన్ని నిలిపివేసిన రెవెన్యూ అధికారులు




**కలువాయి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ స్థలాల్లో అక్రమ భవన నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ హెచ్చరించారు. దర్జాగా చెక్ డాం పై అక్రమ భవన నిర్మాణం సూర్యలో శుక్రవారం వెలువడిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించి మండల పరిధిలోని వెరుబోట్ల పల్లి గ్రామం సర్వే నెంబరు 817 వాగు పోరంబోకు స్థలంలో ఓ ఎన్నారై అక్రమంగా నిర్మిస్తున్న గోడౌను శనివారం వారు పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారి జయరామయ్య తో కలిసి ఆయన జరుగుతున్న నిర్మాణాన్ని నిలుపుదల చేశారు. గోడౌను నిర్మిస్తున్న ఎన్ఆర్ఐ కుటుంబం నెల్లూరులో ఉండి ఇక్కడ పని వాళ్ళ చేత నిర్మాణాన్ని చేపడుతున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన వాగు పోరంబోకు భూములలో అక్రమ నిర్మాణ కట్టడాలను ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా తిరిగి యధావిధిగా నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. వారి వెంట గ్రామ రెవెన్యూ సహాయకులు ఉన్నారు.

# డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణ వి.సుజాత ఆధ్వర్యంలో శనివారం పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా తొలుత స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, తదుపరి కార్యాలయం ఆవరణంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలిగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోయి నేల సారాన్ని తగ్గిస్తాయని, ఇది పంటల ఉత్పత్తిని ప్రభావితం చేస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల హానికరమైన వాయువులు విడుదలవుతాయని, ఇవి వాతావరణాన్ని కలుషితం చేస్తాయని, ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారంలో కలిసిపోవడం వల్ల విషపూరితమైన రసాయనాలు మనుషులకు చేరి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయని, వీటి పై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థరహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుటకు ప్రజలను భాగస్వాములగా చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ ఏటిఓ



డాక్టర్ షేక్ ఖాదర్ వలి, డిపిఎంఓ డాక్టర్ రమేష్, డిఏంఓ హుసేనమ్మ, డెమో కె.కనకరత్నం, న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, డాక్టర్ బాస్కర్, వైద్యాధికారి డాక్టర్ బ్రంహేశ్వర్ నాయుడు, ఏఓ నిశాంత్‌రెడ్డి, హెచ్ఈఈఓ నరసింహరావు, డిప్యూటీ హెచ్ఈఓ ఏ.వేంకటేశు, ఏఎంఓ వి.నాగార్జున, ఆఫీసు సూపరింటెండెంట్లు వేంకటేశ్వరరావు, విజయకుమారి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా శనివారం పొదలకూరు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజ్ఞాన్ కళా శాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పంచాయతీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పంచా యతీ బస్టాండులో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్ఐ షేక్ మహమ్మద్ హనీఫ్ మాట్లాడుతూ..

## ఎస్ఐ షేక్ మహమ్మద్ హనీఫ్ పిలుపు

ప్లాస్టిక్ నిర్మూలించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని ప్లాస్టిక్ నిషేధించడం కన్నా దాని ఉత్పత్తిని నిలిపివేయాలని అందుకు తయారీ సంస్థలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యం అత్యంత ప్రమాదకర మైనదని అది పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. ప్లాస్టిక్ కాలుష్య నివారణే లక్ష్యంగా విద్యార్థులు వారి వారి నివాసాలలో తల్లిదండ్రులకు అవ గాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు క్యాన్సర్ కారకాలుగా పని చేస్తా యని ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తీసుకెళ్లవద్దని సూచించారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నం సుబ్బారావు మాట్లాడుతూ రహిత సమాజంపై ప్రజలు అవగాహన కలిగివుండాలన్నారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా నేడు "ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన' అనే అంశంపై నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనల మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించి, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద "స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించి, ప్రజల్లో, పాఠశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణ రహిత ఉత్పత్తుల వినియోగం, పబ్లిక్ ప్రదేశాలు, ప్రకృతిలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం, నిరోధించడం, కాలుష్య రహిత భూగర్భజల వనరులు పెంచడం, మెరైన్ లైఫ్ ను కాపాడటం, పర్యావరణ అభివృద్ధి, పరిశుభ్రమైన వాతావరణం మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా ప్లాస్టిక్ వినియోగంపై కఠినమైన చట్టాలు అమలు చేయడం, బీచ్‌లు, పార్కులు, చెరువులు, పబ్లిక్ ప్రదేశాలలో క్లీనప్ డ్రైవ్‌లు నిర్వహిం చడం చేపట్టారు. అంతేకాకుండా పరిశ్రమలు, షాపులపై మానిటరింగ్ చేయడంతోపాటు మైక్రో ప్లాస్టిక్ వ్యర్థాలు అనేవి ఫుడ్ చైన్, వాటర్




బాడీస్‌లలో చేరకుండా నివారించడం, ప్లాస్టిక్ మెటీరియల్‌కు చెందిన సూక్ష్మ కణాలు పర్యావరణంలో చేరి, మానవ రోగ్యానికి, వృక్ష, జీవరాశుల జీవన విధానానికి, ప్రకృతికి హానికరంగా మారడాన్ని తగ్గించట, లేదా పూర్తిగా నిర్మూలించాలనీ అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. అంతేకా కుండా జిల్లా వ్యాప్తంగా ఆయా స్టేషన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, టౌన్ డిఎస్పి సింధు ప్రియ, ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్, ట్రైనింగ్ డిఎస్పి శివ ప్రియ, టౌన్ సిఐ లు, ఎస్బి–2 సీఐ, ఆర్ఐ అడ్మిన్, వెల్ఫేర్, ఎంటి, పిసిఆర్, ఎస్సీ/ఎస్టీ సెల్ సీఐ లు, ఆర్ఎస్ఐ లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ చింతలపాలెం గ్రామానికి చెందిన సత్తెనపల్లి చందు, పొట్లూరు శ్రీనివాసులు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కావలి వైద్యశాలలో వైద్యం చేయించుకుంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి 10వేలు రూపాయల వంతున ఆర్థిక సహాయం అందించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు సుధీర్ ఉన్నారు.

# ఆటోల ద్వారా బెల్ట్ షాపులకు మద్యం డోర్ డెలివరీ




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీవారి ఆలయం వెనకనున్న కాలనీలో గుట్టు చప్పుడు కాకుం డా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు గగోలు పెడుతున్నారు. గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న అధికారులు చర్యలు చూపడం లేదని ప్రాంతవాసులు వాపోతున్నారు. మండలంలో కొందరు బ్రాందీ షాపుల యజమానులు గ్రామాలకు ఆటోల ద్వారా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారని గ్రామాలలో అధిక సంఖ్యలో బెల్ట్ షాపులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాలలో మద్యం అమ్మకాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు.

# విద్యార్థులకు వైద్యపరిక్షలు, ఆర్యోగ్య అవగాహన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జెడ్పిహైస్కూల్ విద్యార్థులకు శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోని భవిత కేంద్రంలో వైద్యపరిక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించారు. స్కూలు ప్రధానోపాధ్యాయుడు వి.పోతులూరయ్య పర్యవేక్షణలో స్కూల్ ఉపాధ్యాయుడు పార్లపల్లి నాగరాజారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు హాస్పిటల్‌కు తీసుకెళ్ళగా అక్కడ వైద్యాధికారులు డాక్టర్ దినకర్, డాక్టర్ సుమలతలు వైద్యపరిక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో వైద్యాధికారులు విద్యార్థులకు ఆరోగ్యం గురించి పాటించాల్సిన నియమాలు, అనుసరించాల్సిన విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగరాజారావు, భవితకేంద్ర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రకృతివ్యవసాయ శిక్షణా కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మహిళాసమాఖ్య భవనంలో 3రోజులపాటు నిర్వహించిన శిక్షణాకార్యక్రమం శనివారం సాయంత్రంతో ముగిసింది. ఈసందర్భంగా ఏపిసిఎన్ఎఫ్ డిపిఎం రాజ్‌కుమార్ పిఎండిఎస్ చేయడం వలన భూమిలోపల కలిగే ఉపయోగాలను వివరించారు. రైతుసేవాకేంద్రంలో విఏఏలు, విహెచ్ఏలు ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించి ప్రోత్సహించాలని కోరారు. మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, జూనియర్ ప్రాజెక్ట్‌ఎగ్జిక్యూటివ్ కోటేశ్వరరావు, మాస్టర్‌ట్రైనర్ ఏ.వెంకటలక్ష్మిలు సార్వత్రికసూత్రాలు, ఆర్ఎస్‌కె సిబ్బంది విధులు, కార్యకలాపాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ కృష్ణవేణి, విఏఏలు, విహెచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కండి - ప్రజావసరాల గుర్తించండి





▸ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలి ▸ ఏడాది కాలంలో కూటమి సాధించిన విజయాలు ప్రజలకు వివరించండి ▸ పేదల సొంతింటి కల సాకారం చేస్తాను ▸ కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారు ▸ టిడిపి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వస్తున్న వారిని స్వాగతిద్దాం ▸ ఎవరూ నిరాశపడొద్దు పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది ▸ 'ఇంటింటికి తెలుగుదేశం' సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో పర్యటించారు. స్థానిక టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో నేరుగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా అక్రమంగా తవ్విన గ్రావెల్ భారీ వాహనాలలో తరలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ధ్వంసం చేశారన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల ఆమె ప్రజలకు వివరించారు. గ్రామీణ సమస్యలపై స్థానిక నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆమె నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, మురళి, ఓగు నాగేశ్వర రావు, విజయ రాఘవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిమలూరులో ప్రకృతివ్యవసాయ క్షేత్రపరిశీలన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతివ్యవసాయం గురించి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేలా 3రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా మహిమలూరులో క్షేత్రప్రదర్శన, పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అడిషనల్ డిపిఎం మునిరత్నం ప్రకృతివ్యసాయవిధానాలు, తద్వారా లభించే లాభాలు గురించి వివరించారు. గ్రామంలో ప్రకృతివ్యవసాయం ద్వారా వేసిన పంటలను చూపించారు. సస్యరక్షణకు వినియోగించే కషాయాన్ని తయారుచేసే విదానాన్ని వారు నేరుగా చూపించి వివరించారు. ఏడిఏ ఇ.శైలజాకుమారి మొక్కల ఎదుగుదల, మొక్కల సాంద్రత గురించి వివరించారు. మండలవ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఏటిఎం, మోడల్ బెడ్స్ తయారి, మొక్కలు నాటేవిధానం, ఆకకుకూరలపెంపకం, సాగు విధానం తదితర అంశాలగురించి రైతులకు, సిబ్బందికి వివరించారు. సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. డిఎంఎంపి ఐ.శ్రీనివాసులు మాట్లాడుతూ డైమండ్ బెడ్ ప్రిపరేషన్, సోయింగ్ గురించి



వివరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ అండ్ ఫెర్టిలైజేషన్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కె.కోటేశ్వరరావు, డిజిటల్ మాస్టర్ ట్రైనర్ విజయసింహ, మాస్టర్‌ట్రైనర్ ఏ.వెంకటలక్ష్మి, ఎం.రమణారెడ్డి, ఏయివో కృష్ణవేణి, విఏఏలు, విహెచ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# దూర విద్యా విధానాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంఈఓ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** దూర విద్యా విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పేట మండల విద్యాశాఖ అధికారి 2 డి.సాయిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జడ్పీ హైస్కూల్లో దూర విద్య విధానం సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ దూర విద్యా విధానం అందరికి విద్యను



అందించడంలో భాగంగా అడ్మిషన్స్ జరుగుతున్నాయని ప్రచార కార్యక్రమం అనుమసముద్రంపేట మండల విద్యాశాఖ ద్వారా ప్రారభించడం జరిగినది. దూర విద్యా విధానం లో 10వ తరగతి, ఇంటర్ కోర్సులలో అడ్మిషన్స్ చేరుటకు 14 సంవత్సరాలు నిండిన వారు 10 వ తరగతి లో, 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు ఇంటర్ లో చేరుటకు నియమ నిబందనలు వివరించడం జరిగినది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏ ఎస్ పేట నందు స్టడీ సెంటర్ వుంది. ఈ స్టడీ సెంటర్ ద్వారా అందుబాటులో వున్న వారు పై కోర్సులలో చేరవచ్చని సమాచారమివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 డి.సాయి ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి సిఆర్ఎంటి ఎండి రఫీ, సుధాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో వనమహోత్సవం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్టోన్ హౌస్ పేట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శనివారం ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ వనమహోత్సవం కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం వలన పేరిగే కాలుష్యాన్ని అరికట్టడాన్ని వారికి సింపుల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా పేపర్ బ్యాగుల తయారీలో వారికి అవగాహన కల్పించి వారి చేత తయారు చేయించడం జరిగింది. అదేవిధంగా ప్లాస్టిక్ రీ యూస్ మరియు రీసైక్లింగ్ మీద కూడా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం తల్లిదండ్రులకులకు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా మొక్కల పెంపకం మొదలగు వాటికి సంబంధించి పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. కాలుష్యంపై జరిగే దుష్ప్రభావాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఏజిఎం రవివర్మ, ఆర్ ఐ ఆదిశేషయ్య, ప్రిన్సిపల్ ప్రసాద్, ఏడి ప్రభాకర్, రషీద్, స్టాఫ్ స్కిల్ ట్రైనర్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ ఫ్లోరోసిస్ నివారణపై అవగాహన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఫ్లోరోసిస్ వైద్యాధికారిని దివ్య, శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పిహెచ్సి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కావలి యడవల్లి, గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలోని మూడు నుండి ఐదు తరగతులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి ఫ్లోరోసిస్ ఉన్న విద్యార్థులును గుర్తించి వారికి విటమిన్ సి టాబ్లెట్ లు అందజేశారు, అనంతరం గ్రామ స్థానికులకు దుష్ప్రభావాలు, గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, బి.జ్యోతి రాణి, కే.నాగ వినూత, ఎం ఎల్ హెచ్ పి,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

# ఏఎస్ పేటలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీని స్థానిక ఎస్సై ఏ.సైదులు ఆధ్వర్యంలో ఠాగూర్ స్కూల్ విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఏ.సైదులు మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరు నిషేదించాలని ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ఎస్ఐ విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ తినడం వల్ల మూగ జీవాలు చనిపోతాయని తెలిపారు. అలాగే జూట్ బ్యాగులు వాడడం మంచిదని తెలిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి, హెడ్మాస్టర్ కె దొరస్వామి రెడ్డి,పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన దృశ్యమాలిక




























తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పారిశుధ్య కార్మికులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. అనంతరం వారితో కాసేపు ముచ్చటించిన సీఎం చంద్రబాబు.